

# వినవోయీ! అల్పజీవి!

## విల్‌హెల్మ్ రైక్

తెలుగు అనువాదం : డాక్టర్ సుంకర రామచంద్రరావు

# వినవోయీ! అల్పజీవి!

విల్‌హెల్మ్ రైక్



బొమ్మలు: **విలియం స్టీగ్**

ఇంగ్లీషు అనువాదం : **థియోడార్ పి. ఊల్ఫ్**

తెలుగు అనువాదం: **డాక్టర్ సుంకర రామచంద్రరావు**

సమీక్ష ప్రచురణలు
విజయవాడ
ప్రచురణ సంఖ్య. 5
అక్టోబర్, 2011

ప్రథమ ముద్రణ

వెల : రూ. 75/-

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్, అబిడ్స్,
హైదరాబాద్ - 500 001

ముద్రణ :
డాన్‌బోస్కో టెక్నికల్ స్కూల్ ప్రెస్,
రింగ్‌రోడ్, గుంటూరు - 522 007, ఫోన్ :2350832



**విల్‌హెల్మ్ రైక్**

**1897-1957**



ఓరి దేవుడో

## విషయ సూచిక


| | |
|---|---|
| మా మాట | 9 |
| ముందుమాట | 11 |
| పరిచయం | 19 |
| వినవోయీ! అల్పజీవి! | 23 |
| విల్‌హెల్మ్ రైక్ జీవిత పరిచయం | 131 |

# మా మాట

ఇది సమీక్ష ప్రచురణలు తీసుకువస్తున్న అయిదవ పుస్తకం. తొలి మూడు ప్రచురణలు - **ఆంటోనియో గ్రాంసీ: జీవితం -** కృషి; **నూటయాభై** సంవత్సరాల **కమ్యూనిస్టు ప్రణాళిక; రష్యన్ విప్లవం** - స్పష్టంగా మార్క్సిస్టు ధోరణికి చెందినవి కాగా, నాలుగో ప్రచురణ ఈ ధోరణికి భిన్నమైన ఫ్రాయిడియన్ ఆలోచనా స్రవంతికి చెందిన**నాగరికత - దాని అపశృతులు** అనే సిగ్మండ్ ఫ్రాయిడ్ రచన. నాలుగో ప్రచురణకు రాసిన ముందుమాటలో, కమ్యూనిజంపట్ల మరింత సమగ్ర ప్రాపంచిక దృక్పథం ఏర్పరుచుకునే క్రమానికి, మానవ స్వభావాన్ని గురించి, వ్యక్తి - సమాజం సంబంధం గురించి మరింత లోతైన అవగాహన అవసరమని, ఈ దిశగా ఫ్రాయిడ్ ఆలోచనలతో పరిచయం దోహదం చేయవచ్చని మా అభిప్రాయంగా చెప్పాం. ముఖ్యంగా, వ్యక్తిగా మనిషి జీవితాన్ని శాసించే శారీరక, మానసిక అంశాలు, సామాజిక జీవిగా మనిషి పాత్రను ఏ మేరకు నిర్ణయిస్తాయనే విషయంలో లోతైన అవగాహనకు ఫ్రాయిడ్ రచనలలో ప్రాతిపదిక లభించవచ్చునని, సామాజిక మార్పు క్రమానికి ఈ అవగాహన దోహదం చేస్తుందని కూడా పేర్కొన్నాం.

ఇప్పుడు మా అయిదో ప్రచురణగా విల్‌హెల్మ్ రైక్ రాసిన **వినవోయీ! అల్పజీవి!** అనే పుస్తకం మీ ముందుంచుతున్నాం. ఇది రైక్ రాసిన **Listen, Little Man!** అనే రచనకు అనువాదం. మార్క్స్, ఫ్రాయిడ్‌ల ఆలోచనా రీతుల సంశ్లేషణకు ప్రయత్నించిన తొలి మేధావులలో రైక్ ఒకడు. ఈ ప్రయత్నం విజయవంతం కానప్పటికీ, కాలక్రమంలో ఈ రెండు మేధో సంప్రదాయాలతో తాను విభేదించినప్పటికీ, మనో విజ్ఞాన శాస్త్రంలో, మనో విశ్లేషణ సిద్ధాంతంలో మౌలిక ప్రాధాన్యత కల భావాలను ప్రతిపాదించి, వాటికై జీవితాంతం పోరాడిన మేధావి రైక్. తొలి దశలో ఫ్రాయిడ్‌కి సన్నిహితుడిగా మెలిగాడు. లైంగిక అణచివేతకి పరిష్కారాన్ని లైంగిక స్వేచ్ఛలోకాక సాంస్కృతిక ఉదాత్తీకరణ (cultural sublimation)లో ఫ్రాయిడ్ ప్రతిపాదించడాన్ని రైక్ వ్యతిరేకించాడు ఆరోగ్యవంతమైన, స్వేచ్ఛాయుతమైన లైంగిక జీవితం గడపడమే మానసిక రుగ్మత (neurosis)కి పరిష్కారంగా పేర్కొన్నాడు. కమ్యూనిస్టు దేశాల్లోని స్వేచ్ఛా రాహిత్యాన్ని విమర్శించాడు.

ఫాసిజాన్ని, నాజిజాన్ని రైక్ తీవ్రంగా వ్యతిరేకించాడు. కమ్యూనిస్టు పార్టీ నియంతృత్వాన్ని రెడ్ ఫాసిజంగా విమర్శించాడు. ఈ బలమైన నియంతృత్వ వ్యవస్థలు సాధ్యం కావడానికి, కులీన, శిష్ట వర్గాలనుండే కాక సామాన్య ప్రజానీకం నుండి కూడా

వీటికి మద్దతు లభించడానికి లైంగిక అణచివేత ఫలితంగా ఏర్పడే భావావేశ మహమ్మారి (emotional plague) ఒక ప్రధాన కారణంగా రైక్ భావించాడు. ఈ అంశంపై తన అభిప్రాయాలు వ్యక్తీకరించడానికి **The Mass Psychology of Fascism** అనే పుస్తకం రాశాడు. సామాన్య మానవుని బాధితుడిగానే కాక, బాధ్యుడిగా కూడా రైక్ చూశాడు. వేల సంవత్సరాలుగా సహజాతాల అణచివేతపై ఆధారపడిన సామాజిక నిర్మాణం మనిషి స్వభావాన్ని ఎలా వికృతపరిచింది తన **Listen, Little Man!** అనే పుస్తకంలో పరిశీలించాడు. ఈ పుస్తకం తెలుగు అనువాదాన్ని **వినవోయీ! అల్పజీవి!** అనే శీర్షికతో మీముందుంచుతున్నాం.

యూరోపియన్ ఫాసిజం ఈ పరిశీలన తక్షణ సందర్భం. రైక్ వ్యక్తిగత జీవితంలోని ఘటనలు, ఒడిదుడుకులు ఈ అవగాహనను బలపర్చాయి. మానవ స్వభావంలోని చీకటి కోణాలు ఇందులో ప్రధానంగా ఆవిష్కరించబడినప్పటికీ, ఇది నిరాశావహ చిత్రణ కాదు. మేలుకొలుపు ప్రయత్నం. రుగ్మతను తెలియచెప్పడం, దానిని అధిగమించడానికి దోహదపడుతుంది. రైక్ రాసిన నాటి చారిత్రక సందర్భం నేడు లేనప్పటికీ, రైక్ ఎత్తి చూపిన అల్పత్వ లక్షణాలు ఇప్పటికీ సమాజ జీవనంలో ప్రబలంగా ఉన్నాయి. వీటి మూలాలను అర్థం చేసుకోవడానికి ఈ రచన ఉపయోగపడుతుందనే ఆలోచన ఈ ప్రచురణకి ప్రాతిపదిక.

జర్మన్ మూలానికి థియోడార్ పి. ఊల్ఫ్ చేసిన ఆంగ్లానువాదం నుండి ఈ పుస్తకాన్ని డా॥ సుంకర రామచంద్రరావు తెలుగులోకి అనువదించారు. వీరు జర్నలిస్టుగా పని చేశారు. 'సమ్మర్ హిల్', 'మీ ప్రతిభ మీరు తెలుసుకోండి', 'పిల్లలు ఎలా నేర్చుకుంటారు' అనే పుస్తకాలు గతంలో అనువదించారు. వీటిలో ముఖ్యంగా 'సమ్మర్ హిల్' తెలుగునాట పిల్లల పెంపకం, పిల్లల చదువులకు సంబంధించిన ఆలోచనలపై గణనీయమైన ప్రభావం చూపింది. అనువాదకుడు రైక్ జీవితాన్ని, కృషిని పరిచయం చేస్తూ సంక్షిప్త వ్యాసాన్ని కూడా పొందుపర్చారు. ఇది రైక్‌ని తెలుగు పాఠకులకి పరిచయం చేయడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం. డా॥ వి. బ్రహ్మారెడ్డి గారు (జన విజ్ఞానవేదిక, కర్నూలు) ఆలోచింప చేసే 'ముందు మాట' రాశారు. వీరిరువురికీ మా కృతజ్ఞతలు. ఈ పుస్తకాన్ని చక్కగా రూపొందించేందుకు తోడ్పడిన డాన్‌బోస్కో టెక్నికల్ స్కూల్ ప్రెస్ వారికి మా కృతజ్ఞతలు.

- సమీక్ష

# ముందుమాట

"వినవోయీ! అల్పజీవి!" -ఇదొక అనువాద గ్రంథం. దీన్ని అనువదించింది సుంకర రామచంద్రరావు గారు. ఇది స్వేచ్ఛానువాదం కాదు అనువాదమే. విషయం కొంత క్లిష్టమైనదే అయినా, గొంతు పట్టుకున్నట్లుగా కాకుండా సులభంగా చదవగలం. వీరే గతంలో అనువదించిన 'సమ్మర్ హిల్' 'పిల్లల పెంపకం, పిల్లల చదువు' మీద వచ్చిన మంచి పుస్తకం. దాన్ని కొన్ని వందల కాపీలు నేనే స్వయంగా పంచాను. మరీ ముఖ్యంగా పెళ్ళిళ్ళలో నూతన వధూవరులకు బహుమతిగా యిచ్చాను. "ఈ పుస్తకం పిల్లల్ని కనబోయే లోపల చదవండి" అని రాసి మరీ యిచ్చాను. చదువుతారో, లేదో చెప్పలేను. "ఎవడెలా పోతే నీ కెందుకు! నువ్వు గొప్ప ర్యాంకు తెచ్చుకో" అనే ఫిలాసఫీ నషాళానికెక్కిన నేటి తరం మంచి పుస్తకాలు చదువుతారా? పిల్లలతో చదివిస్తారా? అయినా వెంటబడాల్సిందే కదా!

"అయినా వెంటబడాల్సిందే" అనే అంశాన్నే నొక్కి చెప్పాడు "అల్పజీవి" రచయిత విల్‌హెల్మ్ రైక్. ఈయన వెలిబుచ్చిన భావాలు ఈ రోజుక్కూడా విలువైనవే. 1897లో జన్మించిన విల్‌హెల్మ్ రైక్ 60 సంవత్సరాలు జీవించాడు. రెండు ప్రపంచయుద్ధాలు చూశాడు. సోషలిజం, జాతీయత పేర్లు చెప్పి హిట్లర్ ఏం చేశాడో చూశాడు. (నేషనల్ సోషలిస్టు పార్టీ-ఇది హిట్లర్ పార్టీ పేరు). గొప్ప పేర్లూ, ఆదర్శాలూ చెప్పి జనాన్ని ఎదగనీయకుండా చేసే రాజకీయాలు అప్పుడూ-యిప్పుడూ పెద్దగా మారకుండానే ఉన్నాయి. అవి జనాన్ని కూడా ఎదగనీయటం లేదు.

a *"ఇతరుల చేతిలో బాధలు పడినవారు, ఆ బాధలు పెట్టిన వారిని ఏమీ చేయలేనప్పుడు, తమకు అవకాశం రాగానే తమ క్రింద ఉన్న వారిని ఎక్కువగా బాధలు పెడ్తారు".*

ఇప్పటి కింకా బలంగా ఉన్న 'ర్యాగింగు' సూత్రం యిదే. ఇప్పుడున్న ర్యాగింగు ఇది వరకు ర్యాగింగ్‌కి గురైన వారి నుంచే పుట్టింది. దీన్ని చూడకుండా "ర్యాగింగ్ చేస్తే శిక్షలు వేస్తామంటే" ర్యాగింగ్ ఎలా పోతుంది?

a *"జీవితాలకు భద్రత రావాలంటే ఎర్రఫాసిజం, నల్లఫాసిజం పోవాలి".*

నల్ల ఫాసిజం-హిట్లరు ఫాసిజం.

ఎర్రఫాసిజం-స్టాలిన్ ఫాసిజం అని విల్‌హెల్మ్ రైక్ అభిప్రాయం.

ఫాసిజం ఎర్రగా ఉన్నా, నల్లగా ఉన్నా, తెల్లగా ఉన్నా, పసుపు పచ్చగా ఉన్నా, కాషాయ రంగులో ఉన్నా అది మానవాళి మనుగడకు ప్రమాదమే.

a *"పిల్లలనూ, వారి ఉత్సాహాన్నీ కాపాడాలి".*

a *"విలువలతో కూడిన పిల్లలు/పెద్దలు మాత్రమే విలువలతో కూడిన వ్యక్తులను తయారు చేస్తారు".*

a *"ప్రేమపూరితమైన జీవితం కావాలనుకునేవారు అధికారం కోరరు".*

a *"అల్పజీవీ! నీ కోసం అని చెప్పి అధికారం పొందుతారు. పదే పదే మోసపోతుంటావు" - యిప్పటికీ ఇదే తంతు కాదా!*

a *"నీ వ్యక్తి స్వేచ్ఛకు హామీ యివ్వరు. కాని జాతీయ స్వేచ్ఛ అంటూంటారు పాలకులు".*

a *"నిజమైన గొప్పవారిని చంపుతూంటే చూస్తూ ఊరుకున్నావు.*

*నీ కంటే అల్పులను నీపై అధికారులుగా నీవే చేశావు".*

సాధారణ జనాన్ని తనవైపు తిప్పుకుని హిట్లరు జర్మనీలో గొప్ప వారిని ఎంత మందిని చంపాడో చెప్తున్నాడు రచయిత.

a *"గొప్పవారు జీవించే తీరూ, ఆవేదనా, ఆవేశమూ, వారు నీకోసం (అల్పజీవుల కోసం) చేసే పోరాటాలు నీకు (అల్పజీవికి) పరాయిగా అనిపిస్తున్నాయి".* (జనం కసాయి వారినే నమ్ముతున్నారు. వారి కోసం పోరాడే వారిని గుర్తించటం లేదు).

a *"గొప్పవారు ఆడంబరాలకు దూరం*

*బిరుదులకు దూరం*

*తాము ప్రతిభావంతులమని చెప్పుకోరు.*

*తమకు అన్నీ తెలుసని చెప్పరు.*

*ఎప్పటికయినా నిన్ను నీవు సంస్కరించుకోగలవని నమ్ముతారు.*

*నువ్వు నీ తప్పులను గుర్తించకపోయినా, వారికే ద్రోహం తలపెట్టినా యింకా ఓపిగ్గానే పని చేస్తారు".*

a *"నువ్వు షేర్లు కొంటూంటే వాళ్ళు పరిశోధనలు చేస్తుంటారు".*



a *"నీవు న్యూస్ పేపర్లు రాసిందే నిజమని నమ్ముతావు".*

a *"ఎదగాలంటే భయం నీకు".*

a *"సంతోషాన్ని అనుభవించటం, దాన్ని రక్షించుకోవటం - ఈ పనులు చేయవు నీవు. కాని భద్రత కావాలంటావు. పని చేయకుండా పైవన్నీ ఎలా వస్తాయి?"*

a *"యూదులు ఎవరు? నీలాంటి మనుష్యులే. వారిని హత్య చేసేటప్పుడు నీవేం కోల్పోయావో, అదే నిన్ను ఈ దయనీయ స్థితికి నెట్టింది".*

a *"ఎవరో ఒకరిని ఆకాశానికి నీవు ఎత్తటం కోసం అరవటం మొదలెట్టగానే నీ మెదడు మొద్దుబారింది. నీవు ఎదగటం మానేశావు".*

"హెయిల్ హిట్లర్" అనే వాళ్ళంతా మెదడు మొద్దుబారిన వారే. ఒక హిట్లర్ ఆత్మహత్య చేసుకున్నాడు. కాని చాలా రాజ్యాల్లో హిట్లర్లు చాలా మంది ఇంకా ఉన్నారు. మెదడు మొద్దు బారిన చైతన్యం లేని జనం కోట్లాది మంది ఉన్నారిప్పుడు కూడా.

a *"ఆకలిగొన్న వ్యక్తులు సంస్కృతిని ముందుకు తీసుకెళ్ళలేరు.*

*అన్ని పరిస్థితులు ఈ ప్రపంచానికి సంబంధించినవే.*

*అన్ని రకాల నిరంకుశత్వాల నుంచి నీవే విముక్తి సాధించాలి.*

*నీకా సామర్థ్యం ఉంది".*

*అని చెప్పిన మార్క్స్ "కార్మిక వర్గ నియంతృత్వం కావాలి" అన్నాడు".*

a *"ఆయన చెప్పినవన్నీపోయి, "నియంతృత్వం" మిగిలింది. కమ్యూనిస్టు పార్టీలు అధికారంలో ఉన్న దేశాలలో దీని వలన అసత్యాలు, హింస, చిత్రహింస, రహస్య పోలీసులు, గూఢచారులు, ఫీల్డు మార్షల్స్ వచ్చారు".*

a *"మానవుల విముక్తి కోసమా? - రాజ్యాంగయంత్రాన్ని బలంగా మార్చటమా?*

*చైతన్యవంతులు కావటమా? - ఫిరంగుల మోతలా?*

*పేదరిక నిర్మూలనా? - పేదల నిర్మూలనా?"*

మార్క్స్, లెనిన్‌ల మీద అభిమానముంది విల్‌హెల్మ్ రైక్‌కు. "మార్క్సిజాన్ని మతం"గా మార్చటాన్నీ చూశాడు. రాజ్యాంగయంత్రం చాటున కమ్యూనిస్టులు దాక్కోవటమూ చూశాడు.

a *"ప్రేమా, పనీ, విజ్ఞానమూ అంతర్జాతీయాలు".*

a “మత సహనమంటావు. నీ మతమే ఉండాలంటావు”.

a “సత్యం చెప్పే నీ స్నేహితులను చంపుతావు. నిన్ను విశ్లేషిస్తే భరించవు అల్పజీవీ”.

a “భయపడినవాడు ఎక్కువ అరుస్తాడు”.

a “నా దగ్గర విజ్ఞానం ఉంది. నీ దగ్గర రివాల్వరుంది”.

a “మానసికరుగ్మతలకు గురయిన వారిని నయం చేయటం కన్నా, ఆ రుగ్మతలను నిరోధించటం ముఖ్యం”.

a “సెక్సువల్ హెల్త్ మీద సరయిన విద్య లేనందుకే అపసవ్య ప్రవర్తనలు (పర్వర్షన్లు) వస్తాయి. సోషలిజం వస్తే సెక్స్ సమస్యలు వాటంతటవే పరిష్కారం అవుతాయన్నారు కమ్యూనిస్టులు. అలా వదిలేశారిక. బెర్లిన్‌ను ముట్టడించినప్పుడు రెడ్ ఆర్మీ సైనికులు అన్ని ఆర్మీల్లాగానే బెర్లిన్ స్త్రీల మీద మూకుమ్మడి అత్యాచారాలు చేశారు”.

a “ప్రేమ లేని టీచర్లు పిల్లలను సకల అవలక్షణాలు గల వారిగా తయారు చేస్తారు”.

a “ఏది కావాలి?”

- d నీశ్చే (జర్మన్ తాత్వికుడు) వివరించిన ఉన్నత మానవుడా? -హిట్లర్‌గా దిగజారిన అల్పజీవా?
- d లెనిన్ ప్రతిపాదించిన నిజమైన సోషలిజమా? -స్టాలిన్ ఆచరించిన నియంతృత్వమా?
- d ఏసుక్రీస్తు బోధించిన ఘనమైన నిష్కపటమా? - సెయింట్ పాల్ చర్చి మత గురువులకు చెప్పిన బ్రహ్మచర్యమా? బలవంతపు వివాహాలా?
- d మార్క్సు చెప్పిన సజీవ కార్మిక శక్తా? - మూసలో ఒదిగిన రాజ్యాంగ యంత్రమా?
- d క్రూరమైన “ఇంక్విజిషన్”లా (మత విచారణలు) - గెలీలియో విజ్ఞానమా?

a జీవితం కోసం పని చేయటమా? - చావుకోసం ఎదురుచూడటమా?

వీటిలో ఎటువైపు మొగ్గుతావని విల్‌హెల్మ్ రైక్ అల్పజీవిని అడుగుతున్నాడు.

a “నీ పిల్లలను సహజంగా ఎదగనీయి”



a “ఇచ్చిన వారు యివ్వటంలోనే సంతోషం అనుభవిస్తారు”

a “రాజులూ, అధికారంలో ఉన్న వాళ్ళూ పొలాల్లో, ఫ్యాక్టరీలలో, లేబరేటరీలలో పని చేయలేరు”.

a నీవేం చేయాలి?

“నీ పని (విధి) నీవు చేయటం.

నీ పిల్లలు సంతోషంగా ఎదగటానికి కృషి చేయటం.

నీ భార్యను (జీవిత సహచరిని) ప్రేమించటం.ఇవే నీవు చేయాలి”.

a “యుద్ధాలు వస్తే - ఆకలిగొన్న సైనికులు నీ భార్యపై అత్యాచారం చేస్తారు.

యుద్ధాలు వస్తే - అనాథలైన నీ పిల్లలు ఆకలితో వీధుల్లో పడిపోతారు.

యుద్ధాలు వస్తే - నీవు నిర్జీవమైన గాజు కళ్ళతో ఆకాశం వేపు నిశ్చలంగా చూస్తూ ఉండిపోతావు.

యుద్ధాలు చేయటానికి సమయం లేదని చెప్పు.

పని చైతన్యం (వర్క్‌కల్చర్)తోనే అరాచకాల్ని ఎదిరించాలి”.

a “భద్రత కన్నా జీవితం ముఖ్యం.

డబ్బు కన్నా ప్రేమ ముఖ్యం.

పార్టీ పంథాకన్నా స్వేచ్ఛాలోచన ముఖ్యం అని తలిస్తే నీ జీవితం మంచిగా భద్రంగా ఉంటుంది.

a భద్రత ఎప్పుడుంటుంది?

a “యుద్ధవీరుల అకృత్యాల స్థానంలో గొప్పవారి ఆలోచనలు సొంతం చేసుకుంటే,

రాజకీయ వేత్తల కన్నా నీ పిల్లలకు చదువు చెప్పే టీచర్లకు ఎక్కువ జీతాలు యిస్తే,

వివాహ లైసెన్సు కన్నా స్త్రీ పురుషుల మధ్య ప్రేమకు విలువయిస్తే,

నీ ఆలోచనల్లో లోపాలను గుర్తించి సరి చేసుకుంటే,

నీతోటి పని వారితో భేషజం లేకుండా ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకుంటే,

నీ కూతురు ప్రేమలో పడితే కోపంతో ఊగిపోకుండా, సంతోషంగా ఆమోదిస్తే”

ఇలా సాగుతుంది విల్‌హెల్మ్ రైక్ "స్ట్రీమ్ ఆఫ్ కాన్షస్‌నెస్". ఇందులో చాలా భాగం ఎక్కడో చదివినట్లో, విన్నట్లో అన్పిస్తూ ఉంటుంది.

*విల్‌హెల్మ్ రైక్ జీవితంలోంచే అతని ఆలోచనా స్రవంతి పుట్టింది.* అతనో పేరున్న సైకియాట్రిస్టు.

a న్యూరోసిస్‌కి దారి తీసే సామాజిక కారణాలపై పరిశోధనలు చేశాడు.

a సెక్స్ పరంగా భావప్రాప్తి (ఆర్గాజం) వలన న్యూరోసిస్ లక్షణాలు తగ్గుతాయన్నాడు.

a జీవితంలో సెక్సువాలిటీకి కీలకపాత్ర ఉందన్నాడు.

a సెక్స్ విద్య, జనాభా నియంత్రణ, విడాకుల హక్కులు, మెరుగైన నివాసాల కోసం విస్తృతంగా పనిచేశాడు.

a నాజీ పార్టీ పెరగటాన్ని బహిరంగంగా వ్యతిరేకించాడు. జర్మనీ వదిలి పారిపోవాల్సి వచ్చింది.

a "ఆర్గోన్ ఎక్యుమలేటర్స్", మెడికల్ ఆర్గోన్ థెరపీ ప్రయోగాలు అమెరికాకు వెళ్ళాక చేశాడు.

a కారెక్టర్ ఫార్మేషన్ గురించి కృషి చేశాడు.

a బయలాజికల్ శక్తి అలల మాదిరిగా ప్రయాణిస్తుందన్నాడు.

ఈయన ప్రతిపాదించిన 'ఆర్గోన్ ఎనర్జీ'కి ఆధారాలున్నాయా? ఇదో శాస్త్రీయమైన సమస్య. ఆయన ప్రతిపాదించాడు. ఆయనే నిరూపించాలి. నిరూపిస్తే సత్యం అని నిర్ధారించబడుతుంది. నిరూపించలేకపోతే వీగిపోతుంది. అమెరికాలో ఈ సమస్యను ఇలా చూడకుండా శాస్త్రీయ క్షేత్రాలు తేల్చాల్సిన వాటిని కోర్టులు తేల్చాలనుకున్నాయి. ఆయన సాహిత్యాన్ని తగలబెట్టారు. ఆయన్ను జైల్లో పెట్టారు. జైల్లోనే మరణించాడు చివరకు.

d d d

'అభిప్రాయాలను' ప్రకటించటానికి రచయితకున్న స్వేచ్ఛను ప్రశ్నించరాదనే నా అభిప్రాయం. దేన్నీ గుడ్డిగా నమ్మవద్దని చెప్పిన విల్‌హెల్మ్ రైక్ భావాలను ప్రశ్నిస్తేనో, నిలదీస్తేనో రైక్ వ్యతిరేకించడు. నిరాకరించడు. ప్రయోగానికి సిద్ధమవుతాడు. సత్యమని తేలితే అందరినీ స్వీకరించమంటాడు. అసత్యమని తేలితే (ప్రయోగం ద్వారా తేలితే) తాను వదులుకుంటాడు. అందరినీ వదులుకోమంటాడు. అదే న్యాయంగా అతను



చేయాల్సిన పని. ఈ పద్ధతి మీద తన అభిప్రాయాలు చెప్పటానికి ఆయనిప్పుడు లేడు కదా!

శాస్త్రీయ దృక్పథం ఉండే ఎవరయినా చేయాల్సిందిదే.

తనకంటే ముందున్న ఫిలాసఫర్ల భావాలను చీల్చిచెండాడాడు మార్క్సు. తన భావాలను ఎవరూ పరీక్షించరాదని ఆయన అనలేదు.

మార్క్సును ప్రశ్నిస్తే మార్కిస్టులమనుకునే వారు భరించలేరు. వారిలాగా రైక్ అనుయాయులు రైక్ చెప్పినవన్నీ సత్యాలే అనకూడదు. పరీక్ష చేయకముందు అన్నీ నమ్మకాలే. పరీక్షించిన తర్వాతనే సత్యాలేవో, అసత్యాలేవో తేలతాయి. అసత్యాలు అని తేలాక, కాదు కాదు అవే సత్యాలని అంటే వాటిని మూఢనమ్మకాలంటారు. అలాంటి దారిలో రైక్ అనుయాయులు, మార్క్సు అనుయాయులు, మరెవ్వరి అనుయాయులు గానీ ప్రయాణించితే తప్పవుతుంది.

"సరయినది ఎవరు చెప్పినా స్వీకరించాలి.
సరయినది కాని దాన్ని బ్రహ్మదేవుడు చెప్పినా
గడ్డిపోచలా విసిరేయాలి"

"ఫలానా వ్యక్తి చెప్పాడు కాబట్టి వినాల్సిందే" అంటే అర్థం మనం అల్పజీవులుగా మిగలటమే. అలా అల్పజీవులుగా మిగలొద్దనే రైక్ చెప్పింది. ఆయన చెప్పిన పరిశోధనాంశాలు సరయినవా కాదా అనేది పరిశోధనా క్షేత్రాలు తేల్చాల్సిందే. పనికొచ్చే వాటిని వినమ్రంగా స్వీకరిద్దాం. పనికిరాని వాటిని 'ఇవి పనికిరావిప్పుడు' అని నమ్రతగానే నిరాకరిద్దాం.

రైక్‌ని నెత్తికెత్తుకుని వీరంగం తొక్కనక్కరాలేదు. అలాగని పరీక్షించకుండానే మురికి గుంటలో వేయాల్సిన పనీ లేదు. తులనాత్మకంగా చూడాలి.

**— డా॥ బ్రహ్మారెడ్డి**

# పరిచయం

వినవోయి! అల్పజీవి! అనేది మానవులకు సంబంధించినది. శాస్త్రీయమైన పత్రం కాదు. దీన్ని 1945 వేసవిలో రాశారు. దీన్ని ఆర్గోన్ ఇనిస్టిట్యూట్ ఆర్కైవ్స్ కోసం రాశారు. దీన్ని ప్రచురించడం కోసం రాయలేదు. దశాబ్దాల తరబడి ప్రపంచాన్ని పరిశీలించిన ఒక ప్రకృతి శాస్త్రజ్ఞుని, వైద్యుని అంతరంగంలో పెల్లుబికిన అంతర్గత తుఫాను, వైరుధ్యాలు ఈ పుస్తకంలో వెల్లడించారు. ప్రపంచంలోని అల్పజీవి తనకు తాను ఏవిధమైన హాని చేసుకుంటున్నదీ చూసి ముందు అతను ఆశ్చర్యపోయాడు. తరువాత తీవ్రమైన భయాందోళనలకు గురయ్యాడు. అల్పజీవి ఏవిధంగా బాధలు అనుభవిస్తున్నాడు, ఏవిధంగా తిరగబడుతున్నాడు, శత్రువులను ఏవిధంగా గౌరవిస్తున్నాడు, స్నేహితులను ఏవిధంగా హత్య చేస్తున్నాడు ఇవన్నీ అతనిని కలవరపెట్టాయి. అంతేకాదు, అంతకుముందు శాడిస్టులు, ఉన్నత వర్గాలవారి చేతిలో పడిన బాధల కారణంగా, అల్పజీవి తాను ప్రజాప్రతినిధిగా అధికారం సంపాదించిన తరువాత మరింత క్రూరంగా వ్యవహరిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడడం చూసి అతను తీవ్రమైన భయాందోళనలకు గురయ్యాడు.

అపనిందలు, వ్యర్థప్రేలాపనలకు స్పష్టమైన జవాబివ్వడానికి సగటు మనిషిని ఉద్దేశించి ఈ పుస్తకం రాశాడు. భావావేశపరమైన మహమ్మారి దశాబ్దాల తరబడి ఆర్గోన్ పరిశోధనలను నాశనం చేయడానికి పదేపదే ప్రయత్నాలు చేసింది. (ఇక్కడ గుర్తుంచుకోవలసిందేమంటే ఈ పరిశోధనలు సరైనవికావని రుజువుచేసే ప్రయత్నం జరగలేదు. కేవలం అపనిందలతో నాశనం చేయడానికి ప్రయత్నించారు.) మానవ జీవితానికి, ఆరోగ్యానికి ఆర్గోన్ పరిశోధనలు పెద్దఎత్తున బాధ్యత వహిస్తున్నాయి. ఈ వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకున్నపుడు ఈ 'సంభాషణ'ను చారిత్రక పత్రంగా ప్రచురించడం తప్పనిసరి.

శాస్త్రీయ పరిశోధనలలో తన స్థానం ఏమిటనేది, అనుభవజ్ఞుడైన సైకియాట్రిస్టుకు తాను ఏవిధంగా కనిపిస్తున్నదీ సామాన్యుడు తెలుసుకోవడం అవసరం అనిపిస్తుంది. సామాన్యుడు తప్పనిసరిగా ఈ వాస్తవం తెలుసుకోవాలి. అప్పుడు మాత్రమే ఆధిపత్యం కోసం సామాన్యుడు సాగిస్తున్న ప్రళయాంతకమైన కోరికకు అడ్డుకట్ట వేయడానికి అవకాశం ఏర్పడుతుంది. సామాన్యుడు ఎటువంటి బాధ్యతలను మోస్తున్నాడు; అతను పని చేస్తున్నాడా; ప్రేమిస్తున్నాడా; ద్వేషిస్తూ అపనిందలు వేస్తున్నాడా అనే విషయాలు అతనికి స్పష్టంగా తెలియజేయాలి. నలుపు, ఎరుపు లేదా మరి ఎన్నో విధాల ఫాసిస్టుగా

తను ఎలా మారుతున్నది అతను స్పష్టంగా తెలుసుకోవాలి. మానవ జీవితాలకు భద్రత చేకూర్చడానికి, పిల్లలకు రక్షణ కల్పించడానికి పోరాడేవారు ఎరుపు ఫాసిజాన్ని, నలుపు ఫాసిజాన్ని కూడా ఎదుర్కోగలగాలి. అయితే ఎరుపు ఫాసిస్టులు కూడా అంతకు పూర్వమున్న నలుపు ఫాసిస్టుల మాదిరిగా హత్యాపూరిత సిద్ధాంతాలు ప్రచారం చేయడం ఒక్కటే ఇందుకు కారణం కాదు. వారు ఉత్సాహంతో, ఆరోగ్యంతో తిరుగాడే పిల్లలను వికలాంగులుగా, యంత్రాలుగా, నైతిక విలువల మూర్ఖులుగా తయారుచేస్తున్నారు. ఈ విధంగా చేసినందువల్ల పిల్లలకు రాజ్యాంగ యంత్రం సబబుగా కనపడుతుంది. జీవితంకంటే యుద్ధమే వారికి నచ్చుతుంది. అందువల్ల పిల్లలను, వారిలోని ఉత్సాహాన్ని కాపాడడం మనకున్న ఒకే ఒక ఆశ. టీచర్లకు పిల్లలలో ఉత్సాహాన్ని, వైద్యులకు రోగులలో ఉత్సాహాన్ని నింపడం ఒక్కటే మార్గంకావాలి. ఇది జరిగిన నాడు 'విదేశాంగ విధానం' వంటి పెద్ద పెద్ద ప్రశ్నలకు కూడా సులభమైన పరిష్కారాలు లభిస్తాయి.

ఈ సంభాషణ ఆధారంగా తమతమ జీవితాలను అస్తిత్వాన్ని మలచుకోవాలని నిర్దేశించడంలేదు. ఉత్పత్తిదాయకమైన, సంతోషపూరితమైన వ్యక్తి జీవితంలో భావావేశపరంగా ఎటువంటి తుఫానులు ఎగసిపడుతున్నాయనేది ఈ పుస్తకం వివరిస్తుంది. ఎవరినైనాసరే ఒప్పించాలని లేదా తమవైపుకు తిప్పుకోవాలనే ప్రయత్నం ఇందులో లేదు. పెను తుఫానులను చిత్రీకరించినట్లు జీవితానుభవాలను ఇది చిత్రీకరిస్తుంది. ఈ పుస్తకం చదివేవారు దీన్ని అంగీకరించాలని కోరడంలేదు. ఈ పుస్తకం చదవచ్చు లేదా మానుకోవచ్చు. ఈ పుస్తకంలో ఎటువంటి లక్ష్యాలు, ప్రోగ్రాంలు లేవు. పరిశోధకులు, సిద్ధాంతకర్తలు తాము వ్యక్తులుగా స్పందించే హక్కు కావాలని మాత్రమే ఇది కోరుకుంటున్నది. కవులకు లేదా తత్వవేత్తలకు ఇటువంటి హక్కును ఎవరూ తిరస్కరించలేదు. నిరంతర శ్రమతో పరిశోధన చేసేవారిపై, రహస్యమైన, గుర్తించబడని లక్ష్యంతో, భావావేశ రుగ్మత(emotional plague) మాటువేసి విష బాణాలు ప్రయోగించటం పట్ల ఈ రచన ఒక నిరసన. భావావేశ రుగ్మత (emotional plague) అంటే ఏమిటి, అది ఏవిధంగా పనిచేస్తుంది. ప్రగతిని ఏవిధంగా అడ్డుకుంటుంది అనేది ఇది వివరిస్తుంది. మానవజాతి ఆశలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్న, "మానవ నైజం" లోతులలో నిక్షిప్తమై ఇంతవరకు వెలికితీయబడని అద్భుత శక్తుల పట్ల విశ్వాసాన్ని ఇది ధృవీకరిస్తుంది.

సామాజిక, మానవ అంతర్గత సంబంధాలలో జీవనం పాటించే సహజ దయార్ద్రతవల్ల, ప్రస్తుత పరిస్థితులలో, అది ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నది. తోటి మానవుడు కూడా జీవనానికి అనుకూలమైన సూత్రాలను పాటిస్తూ, దయార్ద్ర లక్షణాలతో, సహాయం అందిస్తూ, తోటి వారికి సహకారం అందజేస్తాడని ఇది విశ్వసిస్తున్నది. కాని





భావావేశాల మహమ్మారి (emotional plague) కొనసాగినంత కాలం ఆరోగ్యవంతమైన పిల్లలు లేదా ఆదిమ మానవులలో ఉండే ఈ మౌలికమైన సహజమైన మానవనైజం హేతుబద్ధమైన జీవన క్రమం కోసం జరిగే పోరాటానికి అత్యంత ప్రమాదంగా పరిణమిస్తుంది. ఈ మహమ్మారికి గురైన వ్యక్తులు తోటివారి ఆలోచనలను, కార్యకలాపాలను కూడా ప్రభావితం చేస్తారు. దయార్ద్ర హృదయుడైన వ్యక్తి, ప్రజలంతా దయాస్వభావులేనని, దానికి అనుగుణంగా పనిచేస్తారని నమ్ముతాడు. కాని ప్రజలంతా అబద్ధాలకోరులని, మోసాలకు పాల్పడతారని, దొంగతనాలు చేస్తారని, అధికారం కోసం పాకులాడుతారని భావావేశ మహమ్మారికి గురైన వ్యక్తి నమ్ముతాడు. దీన్నిబట్టి స్వచ్ఛమైన జీవనానికి ఆటంకాలున్నాయని, అది ప్రమాదంలో ఉందని తేటతెల్లమవుతుంది. స్వచ్ఛమైన జీవనాన్ని మహమ్మారికి గురైన వ్యక్తికి ఇచ్చినప్పుడు, అది పూర్తిగా ఇంకిపోయే వరకు పీల్చివేయబడుతుంది. దూషణకు లేదా ద్రోహానికి గురవుతుంది. అది ఎక్కడ నమ్మిక ఉంచితే అక్కడ మోసానికి గురవుతుంది.

ఇది ఎల్లప్పుడూ ఇలానే ఉంటూ వచ్చింది. నిజమైన జీవనాన్ని కాపాడడానికి, అభివృద్ధి చేయడానికి జరిగే పోరాటంలో అట్టి జీవనం అవసరమైనచోట కఠినంగా వ్యవహరించవలసిన సమయం ఆసన్నమయింది. ఈ క్రమంలో అది ధైర్యంగా సత్యానికి కట్టుబడివున్నట్లైతే, తన దయాగుణాన్ని కోల్పోదు. ఆశావహమైన వాస్తవమేమిటంటే, లక్షలాదిమంది శ్రమైక జీవులు, యోగ్యులైన వ్యక్తులలో ఎల్లప్పుడూ అతికొద్దిమంది అంటురోగులవంటి వ్యక్తులు మాత్రమే హత్యాపూరితమైన విఘాతాన్ని కలిగిస్తారు. గుంపు వ్యక్తులలోని భావావేశ కవచ (emotional armour) నిర్మాణంలో ఇమిడి వుండే నిగూఢమైన, ప్రమాదకరమైన ప్రవృత్తులను ప్రేరేపించడం ద్వారా వారిని సంఘటితపరచి వ్యవస్థీకృత రాజకీయ హింసాకాండకు పురికొల్పుతారు. గుంపు వ్యక్తి (mass Individual) లోని భావావేశ మహమ్మారికి ఒకే ఒక విరుగుడు ఉంది: అట్టి వ్యక్తి నిజమైన జీవన అనుభూతి పొందడం. సహజ జీవనం అధికారం కోరుకోదు. మానవ జీవనంలో సరైన పాత్రను కోరుకుంటుంది. ప్రేమ, పని, విజ్ఞానం అనే మూడు పునాదులపై ఇది ఆధారపడి ఉంది.

భావావేశ మహమ్మారి నుంచి జీవనాన్ని రక్షించాలని కోరుకునేవారు, అమెరికాలో ఉన్నట్లు వాక్ స్వాతంత్ర్యం కావాలని కోరుకోవాలి. కాని భావావేశ పరమైన మహమ్మారి బారినపడినవారు ఈ వాక్ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేస్తారు. అయినప్పటికీ తమ అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి స్వాతంత్ర్యం ఉంటే, చివరకు హేతుబద్ధత విజయం సాధిస్తుంది. ఇదీ ప్రధానమైన ఆశ.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=674**

*** * ***

**Read other books by Dr. Sunkara Rama Chandra Rao @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=215**